

వివేకానందనగర్‌లో సీసీరోడ్డు పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

నాణ్యతా ప్రమాణాలతో సీసీరోడ్డు పనులు చేయాలి

హైదర్‌నగర్, డిసెంబరు23 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ హనుమాన్‌నగర్, వివేకానందనగర్‌లో జరుగుతున్న సీసీరోడ్డు పనులను జీహెచ్ఎంసీ ఏఈ నిఖిల్, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంకతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని, వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సీవరేజ్ లైన్స్‌మార్పి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నరసింహ, ఎర్రన్న, వెంకటయ్య, ఖాసీం, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



విజేత టీంకు రూ.20వేల నగదు పురస్కారం అందజేస్తున్న మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు

ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి) : సెల్‌ఫోన్లకు అతుక్కుపోయే యువత వల్ల ప్రమాదం పొంచి ఉందని, వారిని క్రీడలవైపు మళ్లించగలిగితే ప్రయోజనం ఉంటుందని బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. ఈ మేరకు మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను మూడు రోజుల పాటు కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌లో నిర్వహించారు. అధ్యక్షులు మాధవరం కాంతారావుతో కలిసి రాజేశ్వరరావు విజేతలకు నగదు బహుమతులు, మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో కర్ర గోపీ కృష్ణ, శ్రీకర్‌రావు, వినోద్, పవన్ , గురుప్రసాద్, ప్రేమ్‌కుమార్, వీరాచారి, సత్యనారాయణ, సూరిబాబు, గణేష్, శేఖర్, సన్నీ, రవి, రేవతి, శిరీష పాల్గొన్నారు.



సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 26మందికి మంజూరైన రూ.10,71,500 చెక్కులను తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు - హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)

రైలులో మధ్యప్రదేశ్ వాసి ఆత్మహత్య

అడ్డగుట్ట, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): రైలు బాత్‌రూమ్‌లో పురుగుల మందు తాగి మధ్యప్రదేశ్ వాసి ఆత్మహత్య చేసుకున్నాడు. సికింద్రాబాద్ రైల్వేపోలీస్‌స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆరో ప్లాట్‌ఫామ్‌కు ఆదివారం రాత్రి 10.30 గంటల సమయంలో రక్సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చింది. ఎస్-10కోచ్‌లో బాత్‌రూమ్‌లో ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు ప్రయాణికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. బాత్‌రూమ్ తలుపులను పోలీసులు పగలకొట్టారు. మృతదేహం పక్కనే క్రిమిసంహారక మందు బాటిల్ పడి ఉంది. మృతుడు జేబులో లభించిన గ్యాస్ బిల్లు, ఆధార్‌కార్డు ప్రకారం మధ్యప్రదేశ్ జబల్పూర్‌కు చెందిన వివేక్‌సింగ్ లోడిగా పోలీసులు గుర్తించారు. మృతుడు వయస్సు 40-45 సంవత్సరాలుంటాయని పోలీసులు తెలిపారు. ఆర్థిక, కుటుంబ, అనారోగ్య సమస్యల వలనే మృతుడు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని గాంధీమార్చురీకి తరలించామని, మృతుడు కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని పోలీసులు తెలిపారు.



వివేక్‌సింగ్ మృతదేహం

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

చందానగర్,డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతడి నుంచి 9.3కిలోల గంజాయి, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సంఘటన శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధి గోపన్‌పల్లిలో జరిగింది. రాజేంద్రనగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి వివరాల ప్రకారం బీదర్‌కు చెందిన శ్రీకాంత్(25) బీదర్ నుండి హైదరాబాద్‌కు గంజాయి సరఫరా చేస్తున్నాడు. సోమవారం గోపన్‌పల్లి అండర్ బ్రిడ్జి వద్ద తనిఖీలు నిర్వహించారు. ద్విచక్రవాహనంపై వెళ్తున్న శ్రీకాంత్ పోలీసులను చూసి కంగారుపడ్డాడు. అనుమానంతో అతని అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి సరఫరా చేస్తున్నట్లు అంగీకరించారు. ఈ దాడుల్లో శేరిలింగంపల్లి ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్‌గౌడ్, ఎస్సైలు కిరణ్‌కుమార్, మోగలయ్య, సిబ్బంది ఉన్నారు.

ఐదుగురు బిల్డర్లపై కేసు

హైదర్‌నగర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను సీజ్ చేసినప్పటికీ, నిర్మాణాలు కొనసాగించిన పలువురు బిల్డర్లు, భవనాల యజమానులపై కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషనులో సోమవారం కేసులు నమోదయ్యాయి. మూసాపేట సర్కిల్ పరిధిలోని వసంత్‌నగర్, భగత్ సింగ్ నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా పలువురు బిల్డర్లు నిర్మాణాలు చేపట్టారు. ఆయా నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పలుమార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకు స్పందించిన అధికారులు వాటిని సీజ్ చేశారు. అయితే సీజ్ చేసిన రిబ్బన్లను తొలగించిన భవన యజమానులు వారు అనుకున్న విధంగానే నిర్మాణాలు పూర్తిచేశారు. దీంతో ఆగ్రహించిన మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వండి : జీఎం

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): రైళ్ల నిర్వహణలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ రైల్ నిలయంలో సోమవారం రైల్వే సేఫ్టీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు. అరుణ్‌కుమార్‌జైన్ మాట్లాడుతూ..రాబోయే రుతుపవనాలను దృష్టిలో ఉంచుకుని రైలు కార్యకలాపాల పర్యవేక్షణ, భద్రతా పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. అలాగే, రైళ్ల సమయపాలనను పర్యవేక్షించాలని, ట్రాక్‌ల నిర్వహణను ఆకస్మికంగా తనిఖీలు చేయాలన్నారు. సేఫ్టీ అంశాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి తరచూ కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. జోన్ పరిధిలో పొగను గుర్తించే పరికరాలు, అగ్నిమాపక యంత్రాలు తదితర భద్రత సంబంధిత నిల్వలు అందుబాటులో ఉన్నాయని అధికారులు జనరల్ మేనేజర్‌కు తెలిపారు. సమావేశంలో రైల్వే అదనపు జీఎంనీరజ్ అగర్వాల్, రైల్వే మేనేజర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీఎం ఏకే జైన్, అదనపు జీఎం అగర్వాల్

షాపింగ్‌కు C/O కేపీహెచ్‌బీ

ఇద్దరు, ముగ్గురు కలిసి కొంటే ప్రయోజనమే



రాయితీలతో కస్టమర్లను రప్పించుకుంటున్న షాపింగ్ మాల్స్

క్రిస్మస్, ఇయర్ ఎండ్, న్యూ ఇయర్ సేల్స్‌తో కొనసాగుతున్న డిస్కౌంట్ల పరంపర

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్, న్యూ ఇయర్ ఆఫర్స్, ఇయర్ ఎండ్ సేల్‌తో షాపింగ్‌కు రమ్మంటూ మాల్స్‌తో పాటు పెద్దపెద్ద షాపింగ్ మాల్స్, బ్రాండెడ్ అవుట్‌లెట్స్ కొనుగోలు దారులను ఆహ్వానిస్తున్నాయి. షాపింగ్ చేసేందుకు ఇదే మంచి సమయం కూడా. తక్కువ ధరకు ఎక్కువ కొనుగోలు చేయవచ్చు. ఇద్దరు ముగ్గురు కలిసి కొనుగోలు చేస్తే డబ్బు ఆదాతో పాటు నచ్చిన బ్రాండ్ ను మన సొంతం చేసుకోవచ్చు. బడ్జెట్ గురించి ఆలోచిస్తూ వాయిదాలు వేసేవారు ఒక్కసారి లుక్కేస్తే మంచిది.

కూకట్‌పల్లిలో ప్రముఖ మాల్స్

కూకట్‌పల్లి ప్రాంతంలో మాల్స్‌కు కొదవ లేదు. కేపీహెచ్‌బీలో నెక్సస్ మాల్, లులు మాల్, ఎస్ఎస్ ఎల్ మాల్, కూకట్‌పల్లిలో అశోకా వన్ మాల్ ఉన్నాయి. వీటిలో ఒక్కసారి అడుగుపెడితే పదుల సంఖ్యలో జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్స్ అవుట్‌లెట్స్ ఉన్నాయి. క్రిస్మస్, న్యూ ఇయర్ ఆఫర్లతో పాటు ఇయర్ ఎండ్ సేల్‌తో 70శాతం వరకు డిస్కౌంట్ల పరంపర కొనసాగుతోంది. బ్లాక్ ఫ్రైడే సేల్‌తో మాల్స్ స్టాక్ సేల్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నాయని చెప్పవచ్చు. కాస్త సమయం వెచ్చించి ఆయా మాల్స్‌లోని అవుట్‌లెట్స్‌ను సందర్శిస్తే మనకు ఉన్న బడ్జెట్‌లో దొరుకుతాయా లేదా అన్నది తెలుస్తుంది. ఏ కార్డు మీద ఆఫర్ ఉంటే దానిమీదనే కొనుగోలు చేయండి. తక్కువ ధరలో మంచి ఇంటర్నేషనల్ బ్రాండ్ దొరికితే కొనొచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు అవసరం

- ఆఫర్లు ఇస్తున్నారు కదా అని అవసరం లేకున్నా కొని అప్పులపాలు కావద్దు. మన దగ్గర కొనేస్తోమత లేకున్నా అప్పు ఇస్తున్నారని కొంటే ఆ తర్వాత అప్పు తీర్చేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుంది.
- తక్కువ ధరకు వస్తున్నాయని స్నేహితులు, సహోద్యోగుల కార్డ్స్ తీసుకొని ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్‌లు, బ్రాండెడ్ దుస్తులు కొనకూడదు. వాటికి చెల్లించే నగదు మన వద్ద ఉంది అంటేనే కొనుగోలు చేయాలి.
- మనకు ఒకటి లేదా రెండు అవసరం ఉంటే ఆ బ్రాండ్‌లో రూ.19,999 కొంటేనే ఆఫర్ వర్తిస్తుంది అని ఉంటుంది. దానికోసం బడ్జెట్‌కు మించి కొంటే తర్వాత ఇబ్బంది పడేది మనమే అన్నది గుర్తుంచుకోవాలి.
- మొహమాటపడి కార్డు అడిగితే ఇచ్చిన వారు మళ్లీ సకాలంలో బిల్లులు చెల్లిస్తారని ఆశించకుండా ఉంటేనే ఇవ్వండి. కార్డు ఇచ్చి ఆ తర్వాత మీరు అతను లేదా ఆమెకు పగ అవుతారని కూడా గుర్తుంచుకోండి.
- క్రెడిట్ కార్డు ద్వారా ఎడాపెడా షాపింగ్ చేయడమూ మంచిదికాదు. అది అప్పు చేయడమే. దాన్ని తిరిగి సకాలంలో చెల్లించకుంటే రూ.2 నుంచి రూ.4 వరకు వడ్డీ, పెనాల్టీలు ఉంటాయని తెలుసుకోండి.
- మాల్స్‌కు వెళ్లగానే కొనాల్సిన వాటికంటే ఎక్కువ కొంటే అది మన బడ్జెట్‌ను తలకిందులు చేస్తుంది. స్థోమతకు మించి షాపింగ్ చేస్తే అప్పుల పాలై వాటిని తీర్చడానికి అప్పుల మీద అప్పులు చేయడం అవసరమా?

కలిసి కొంటే..

రూ.4999 నుంచి 19,999 వరకు కొనుగోలు చేస్తే బ్రాండెడ్ ఆఫర్లతో పాటు మాల్ నుంచి ప్రత్యేక గిఫ్ట్ ఇస్తున్నారు. ఇక క్రెడిట్ కార్డ్స్‌పై స్పాట్ డిస్కౌంట్, బై నవ్.. పే లేటర్, డెబిట్, క్రెడిట్ కార్డ్స్‌పై ఈఎంఐ ఆఫర్లు, బై టూ.. గెట్ టూ ఫ్రీ, బై త్రీ.. గెట్ త్రీ ఫ్రీ అంటూ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఒకరు కొనేకంటే ఇద్దరు లేదా ముగ్గురు కలిసి కొనుగోలు చేయడం వల్ల మీకు నచ్చిన, మెచ్చినవి మీరు అనుకున్న బడ్జెట్‌లో సొంతం చేసుకోవచ్చు. షాపింగ్‌కు ఒక్కరే వెళ్లే బదులు మీతోటి సహోద్యోగులు, స్నేహితులతో కలిసి వెళ్లడం వల్ల అందరూ కలిపి ఒకే బ్రాండ్ లేదా ఒకే కార్డుపై కొనుగోలు చేయడం వల్ల రెండు ఆఫర్లు మీరు ఉపయోగించుకోవచ్చు.

ముగిసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ శిక్షణ

రాయదుర్గం, డిసెంబరు23 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని నిథమ్‌లో పది రోజుల ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణ శిక్షణ సోమవారంతో ముగిసింది. ఈనెల 14 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించిన శిక్షణలో 28మంది మహిళలు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా అన్నం, టీ రకాలు, తెలంగాణ స్నాక్స్ స్వీట్లు, బేసిక్ గ్రేవీస్, బిర్యానీ, సావరీ వంటి వంటిలో శిక్షణ అందించారు. శిక్షణ పూర్తిచేసుకున్నవారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వచ్చే ఏడాది మరో ఐదు బ్యాచ్‌లకు శిక్షణ ఇవ్వనున్నట్లు నిథమ్ డైరెక్టర్ హనుమంత్ కొండిబా తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణ శిక్షణ అనేకమంది మహిళలకు విజయవంతమైన వ్యవస్థాపకులుగా మారడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, మహిళలు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు



టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌తో కలిసి కేక్ కట్ చేస్తున్న కొప్పిశెట్టి దినేష్ కుమార్



మూసాపేట్ జనతానగర్‌లో క్రిస్మస్ వేడుకల్లో బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ,డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ మెట్టుగూడలోని సెయింట్ ఆంథోనీస్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌తో కలిసి కొప్పిశెట్టి దినేష్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే మూసాపేట్ జనతానగర్‌లో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మోయిజ్, ఆరిఫ్, సాయి పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో భద్రత : ఎమ్మెల్యే

హైదర్‌నగర్, డిసెంబరు23 (ఆంధ్రజ్యోతి): ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట్ బడేమజీద్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలు, ఇళ్లు, ప్రార్థనా మందిరాల పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో భద్రత ఉంటుందన్నారు. అనుమానితులు, అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు దోహదం చేస్తాయన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి) : బాలాజీనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యం లో మంగళవారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఇందూ విల్లా అండ్ అపార్ట్‌మెంట్స్, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆర్‌టీవో ఆఫీస్, నాలుగో ఫేజ్ ఎల్ఐజీ ప్లాట్స్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.



ప్రజావాణి కార్యక్రమంలో జడ్సీ అపూర్వ్ చౌహాన్, ఇతర విభాగాల అధికారులు

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి జడ్సీ ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 16 ఫిర్యాదులు అందగా.. అందులో టౌన్‌ప్లానింగ్ - 11 దరఖాస్తులు అందడం గమనార్హం. ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు జడ్సీ ఆదేశాలు జారీచేశారు.



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

టీడీపీ సభ్యత్వ నమోదు

హైదర్‌నగర్, డిసెంబరు23 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ ఏవీబీపీపురంలో పార్టీ సీనియర్ నాయకుడు రామోజు శివకుమార్ ఆధ్వర్యంలో సోమవారం టీడీపీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ పొలిట్‌బ్యూరో మెంబర్ అరవింద్ కుమార్‌గౌడ్ హాజరై పలువురికి పార్టీ సభ్యత్వాలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాతూరి వెంకట్రావు, సిద్దయ్య, వెంకటేష్, శ్రీధర్, రాంబాబు, భీం, సీత, హరిబాబు, చిన్న నరసింహ, శ్రీనివాస్, సాయిరామ్, సందీప్, సిరాజ్, ఉత్తమ్, తదితరులు పాల్గొన్నారు.

26న సీపీఐ వందేళ్ల వేడుకలు

హైదర్‌నగర్,డిసెంబరు23 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సీపీఐ పార్టీ కార్యాలయంలో శాఖ కార్యదర్శి మనోచారి అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ మండల కార్యదర్శి కృష్ణ హాజరై పార్టీ సభ్యులకు పార్టీ కార్డులను అందజేశారు. ఈనెల 26న సీపీఐ 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాములు, మనో కె కృష్ణచారి, గంగన్న, ఉమారాణి, లక్ష్మీ, చంద్రమ్మ, రాజు, జోలే తదితరులు పాల్గొన్నారు.

జైలులో పరిచయం.. బయటకు వచ్చి దందా

- డ్రగ్స్ విక్రయిస్తున్న పాత నేరస్తులు
- ఇద్దరు పెడ్లర్లు, కొనుగోలుదారుడు అరెస్ట్
- రూ.3.35 లక్షల విలువైన మత్తు పదార్థం స్వాధీనం

హైదరాబాద్ సిటీ, డిసెంబరు23 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి నగరంలో విక్రయిస్తున్న ఇద్దరు డ్రగ్ పెడ్లర్లతో పాటు డ్రగ్స్ కొనుగోలుదారుడిని సౌత్‌వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. అంబర్‌పేటకు చెందిన సోలోమన్ సుశాయిరాజ్(33) డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడు. సులభంగా డబ్బు సంపాదించేందుకు 2021లో స్థానికంగా గంజాయి కొనుగోలు చేయడంతో పాటు తన స్నేహితుడు అబ్బుతో కలిసి బెంగళూరు, గోవా తదితర ప్రాంతాలకు వెళ్లి ఎండీఎంఏ, చరస్, ఎక్స్‌టసీ పిల్స్ కొని నగరంలో విక్రయిస్తున్నాడు. డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరిని అంబర్‌పేట ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత సోలోమన్ తిరిగి డ్రగ్స్ విక్రయించడం ప్రారంభించాడు. డ్రగ్స్ విక్రయిస్తున్న సోలోమన్‌ను 2023 సంవత్సరంలో ఎల్‌బీనగర్ పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. జైలులో అతడికి గంజాయి కేసులో అరెస్టయిన గౌస్ పరిచయమయ్యాడు. జైలు నుంచి విడుదలైన తర్వాత ఇద్దరు కలిసి డ్రగ్స్ దందా చేయడం ప్రారంభించారు. బెంగళూరులో డ్రగ్స్ విక్రేత నుంచి కొకైన్, ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీలు కొనుగోలు చేసి వారు సేవించడమే కాకుండా ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. వీరి దందాపై పక్కా సమాచారమందుకున్న సౌత్‌వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ అంబర్‌పేట పోలీసులు కలిసి వీరిద్దరిని అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.3.35 లక్షల విలువైన 6 గ్రాముల కొకైన్, 15 గ్రాముల ఎండీఎంఏ, 2 ఎల్ఎస్‌డీ బ్లాట్లు, డ్రగ్ సేవించే కిట్, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.



నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న డ్రగ్స్

బైక్‌ను ఢీ కొట్టిన లారీ

●ఇద్దరు డిప్లొమా విద్యార్థులకు తీవ్ర గాయాలు ● ఒకరి పరిస్థితి విషమం



తీవ్ర గాయాలకు గురై అపస్మారక స్థితికి చేరుకున్న అభిరాం, రాజాపతి

హయత్‌నగర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): వేగంగా వస్తున్న లారీ బైక్ పైన వస్తున్న ఇద్దరు విద్యార్థులను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన విద్యార్థులను పోలీసులు ఆస్పత్రికి తరలించారు. ఓ విద్యార్థి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం పెద్దఅంబర్‌పేట్ ఔటర్ రింగు రోడ్డు వద్ద జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మంచిర్యాల జిల్లా చెన్నూరుకు చెందిన రాజాపతి(20), అదే జిల్లాలోని సుద్దాల గ్రామానికి చెందిన అభిరాం(16) అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతున్నారు. వీరిందరు హయత్‌నగర్ భాగ్యలత కాలనీలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఉంటూ డిప్లొమా చేస్తున్నారు. సోమవారం ఉదయం 10గంటలకు బైకు పైన కళాశాలకు వెళ్లారు. మధ్యాహ్నం 1.30గంటలకు కళాశాల నుంచి హాస్టల్‌కు వస్తున్నారు. పెద్దఅంబర్‌పేట్ ఔటర్ రింగు రోడ్డు వద్దకు చేరుకోగానే కొహెడా సర్వీస్ రోడ్డు నుంచి జాతీయ రహదారిపైకి వస్తున్న టిప్పర్ విద్యార్థుల బైకును వేగంగా ఢీకొట్టింది. దీంతో ఇద్దరు విద్యార్థులు తీవ్ర గాయాలకు గురై రోడ్డు పైన పడి అపస్మారక స్థితికి చేరుకున్నారు. వెంటనే హయత్‌నగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర గాయాలకు గురైన ఇద్దరిని హయత్‌నగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. రాజాపతి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అభిరాం కాలుకు తీవ్ర గాయమైందని తెలిపారు. ఇద్దరికి తలకు ఇతర భాగాలకు కూడా గాయాలు అయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదానికి కారణమైన టిప్పర్

యువతను వ్యవసాయంవైపు మళ్లించాలి

వ్యవసాయశాఖ మాజీ మంత్రి డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి

రాజేంద్రనగర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): విద్యావంతులైన యువతను వ్యవసాయం వైపు ఆకర్షించే విధం గా మనమందరం దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి సూచించారు. లేకపోతే భవిష్యత్ తరాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తోందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు విజయవంతంగా నిర్వహించిన నేపథ్యం లో సోమవారం సాయంత్రం వర్సిటీ ఆడిటోరియంలో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి మాట్లాడుతూ... వ్యవసాయం లాభసాటిగా ఉండకపోవడం వల్లనే రైతులు సంక్షోభం ఎదుర్కొంటున్నారని, దీని నివారణకు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిష్కారాలు సూచించాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ అంశాలకు సంబంధించి తాను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక ఇస్తానని హామీ ఇచ్చారు. 2004 - 2014 మధ్య వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక వెలుగు వెలిగిందని ఆ తర్వాత వెలుగులు మసకబారిపోయాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కల వేణుగోపాల్ అన్నారు. అందరి సహకారంలో వజ్రోత్సవాలు విజయవంతంగా ముగిశాయని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు.

గత చరిత్రను స్మరించుకుంటు భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు ఈ వజ్రోత్సవాలు ఉపయోగపడతాయన్నారు. 2025 జనవరి నాటికి వర్సిటీకి పూర్తిస్థాయి యూనివర్సిటీ అధికారులను నియమించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ పరిశోధన సంచాలకులు డాక్టర్ పి.రఘురామిరెడ్డి, ప్లానింగ్ అండ్ మానిటరింగ్ సెల్ డైరెక్టర్ మల్లారెడ్డి పాల్గొన్నారు.



డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డికి జ్ఞాపికను బహూకరిస్తున్న వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

వైస్ చాన్స్‌లర్‌కు అభినందనలు

వైస్ చాన్స్‌లర్‌గా బాధ్యతలు చేపట్టిన 60 రోజుల్లోనే వ్యవసాయ విశ్వవిద్యాలయం 60 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించిన వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యను విద్యార్థులు, ఉద్యోగులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు అభినందించారు.



స్టాళ్లను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మోతీనగర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని మహిళలందరినీ కోటీశ్వరులుగా తయారుచేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం మాదాపూర్‌లోని దస్పల్లా హోటల్‌లో జరిగిన అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులను నగరంలోని శిల్పారామంలో అమ్ముకునే విధంగా చేసినట్లే, ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఏర్పాట్లు చేస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో తమ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల మేర మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేసేందుకు తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు స్టాళ్లను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి ప్రతిభావంతులకు బహుమతులు అందజేశారు.

అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

భెల్‌కాలనీ, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కంప్యూటర్ సైన్స్- అప్లికేషన్, రాజనీతిశాస్త్రంలో బోధనం కోసం అతిథి అధ్యాపకులుగా పని చేసేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.కవిత తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. అనుభవమున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సెట్, పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం ఉత్తీర్ణత సాధించి ఉండే అర్హులన్నారు. ఆశక్తి గల అధ్యాపకులు జనవరి 2వ తేదీలోగా కాలేజీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 3వ తేదీన ఇంటర్వ్యూ నిర్వహించి అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు.



ట్రోఫీ ప్రదానం చేసిన అభిషేక్ రెడ్డి

కేఎస్‌జీ బాస్కెట్‌బాల్ విజేత ఫ్యూచర్ కిడ్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): కేఎస్‌జీ వర్సిటీ బాస్కెట్‌బాల్ లీగ్ బాలికల విభాగంలో ఫ్యూచర్ కిడ్స్, బాలుర విభాగంలో ఓక్రిడ్జ్ జట్లు టైటిళ్లు సాధించాయి. పాఠశాలస్థాయి నుంచి ప్రతిభావంతులైన బాస్కెట్‌బాల్ క్రీడాకారులను గుర్తించి వారిని అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన విధంగా తీర్చిదిద్దేందుకు కేఎస్‌జీ వర్సిటీ బాస్కెట్‌బాల్ లీగ్ ఒక మంచి వేదికగా ఉపయోగపడతుందని కంకణాల స్పోర్ట్స్ గ్రూప్ ప్రమోటర్ అభిషేక్ రెడ్డి వెల్లడించారు. ఈ లీగ్‌లో 55 పాఠశాలల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు ఈ లీగ్‌లో పాల్గొన్నారని అభిషేక్ రెడ్డి తెలిపారు. సోమవారం మదాపూర్‌లోని డీబీఏ బాస్కెట్‌బాల్ ప్రాంగణంలో జరిగిన ఈ పోటీల్లో బాలికల ఫైనల్లో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ 46-28తో డీపీఎస్ హైదరాబాద్‌పై నెగ్గగా, బాలుర ఫైనల్లో ఓక్రిడ్జ్ గచ్చిబౌలి జట్టు 80-65తో చిరెక్ కొండాపూర్ జట్టుపై గెలిచింది. విజేత జట్లకు అభిషేక్ రెడ్డి ట్రోఫీలు ప్రదానం చేశారు.



అవార్డుల వేడుక

● ఫ్యాషన్ షోలో తళుక్కుమన్న సెలబ్రిటీలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): పలు రంగాలలో అపూర్వ ప్రతిభాపాటవాలను కనబరచడంతో పాటుగా తామెంచుకున్న రంగాలకే వన్నె తెచ్చిన వైశ్య మహిళామణులను గౌరవిస్తూ వైశ్య లైమ్‌లైట్ అవార్డులను అందించింది ఆ సంస్థ. సోమవారం రాత్రి మాదాపూర్‌లోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్‌ఐసీసీ)లో జరిగిన ఈ వేడుకలలో తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత, మాజీ ఎంఎల్‌ఏ బీగల గణేష్, అంబికా కృష్ణ , వైశ్య లైమ్‌లైట్ అవార్డుల వ్యవస్థాపకులు శివకుమార్ తదితరులు పాల్గొని పలువురికి అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న మహిళలలో వైశ్య కమ్యూనిటీలో మొట్టమొదటి మహిళా పైలెట్ మధుకృష్ణ, దుబాయ్‌కు చెందిన సీనియర్ న్యాయవాది అనురాధ ఒబిలిశెట్టి, మొట్టమొదటి మహిళా సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ దీప్తి మట్టా తదితరులు ఉన్నారు. మొత్తం 17 మందికి ఈ అవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో గాయని మంగ్లీ, నటి సునయన, క్రీడాకారిణి నైనా జైశ్వాల్ తదితరులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో భాగంగా మానేపల్లి జ్యువెలర్స్ సంస్థ ప్రత్యేకంగా ఫ్యాషన్ షోను నిర్వహించింది. తాజా ఆభరణాల ధోరణులను ప్రదర్శిస్తూ మోడల్స్ ర్యాంప్ వాక్ చేసి ఆహూతులను ఆకట్టుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థిని మృతి

● పూర్వవిద్యార్థుల సమ్మేళనానికి వెళ్లొస్తూ..

రాయదుర్గం, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థిని మృతిచెందిన సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డికి చెందిన శ్రీవాణి(21) గండిపేటలోని సీబీఐటీలో ఇంజనీరింగ్ 4వ సంవత్సరం చదువుతూ అక్కడే పీజీ హాస్టల్‌లో ఉంటుంది. కాగా, ఆదివారం కామారెడ్డిలో పదోతరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరగడంతో ఆ కార్యక్రమానికి హాజరై తిరిగి నగరానికి వచ్చింది. రాత్రి సుమారు ఒంటిగంట సమయంలో కూకట్‌పల్లి జేఎన్‌టీయూ వద్ద బస్సు దిగిన శ్రీవాణి తన స్నేహితుడు వెంకటరెడ్డి బైక్‌పై ఇద్దరు జేఎన్‌టీయూ నుంచి గండిపేటకు బయలుదేరారు. నానక్‌రాంగూడ ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డులో వెళ్తుండగా టోల్‌గేటు దగ్గరలో 1.50 గంటల సమయంలో వీరు వెళ్తున్న బైక్‌ను సాయిక్రైలాష్(19) కారులో వేగంగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో ద్విచక్రదారులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే దారిన వెళ్లేవారు 100కు డయల్ చేసి సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం కొండాపూర్ ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు శ్రీవాణి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. వెంకటరెడ్డి తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రంథాలయాలు గాలికే..!

● ఉద్యోగులు లేక శేరిలింగంపల్లిలో మూత

● ఇబ్బందులు పడుతున్న పాఠకులు, నిరుద్యోగులు

● కోట్లాది రూపాయల నిధులు ఉన్నా.. పట్టించుకోని ప్రభుత్వాలు

గచ్చిబౌలి, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా పేరున్న శేరిలింగంపల్లిలోని గ్రంథాలయాలను ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసింది. పాత ఉద్యోగులు పదవీ విరమణ చేయడం.. కొత్తగా నియామకాలు లేకపోవడంతో లైబ్రరీలు మూతపడుతున్నాయి. కోట్ల రూపాయల నిధులు ప్రతినెలా గ్రంథాలయాలకు అందుతున్నా.. వాటిని అభివృద్ధికోసం ఖర్చుచేసి చక్కగా నడపాల్సిన బాధ్యత ఎవరూ తీసుకోవడం లేదు. గ్రంథాలయాలంటే ప్రజలకు విజ్ఞానాన్ని పెంచుతూ వారిని చైతన్య పరచడానికి ఉపయోగపడతాయి. స్వాతంత్ర్యం పూర్వం నుండే గ్రంథాలయాల వ్యవస్థ దేశ వ్యాప్తంగా ఉంది. అందులో భాగంగానే మనరాష్ట్రంలోకూడా ఈ వ్యవస్థ నడుస్తోంది. గత 30ఏళ్లుగా ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. దీంతో గ్రంథాలయాలు మూతపడుతున్నాయి. అందుకు ఉదాహరణే శేరిలింగంపల్లి తారానగర్, లింగంపల్లి పాతమున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న గ్రంథాలయాలను చెప్పుకోవచ్చు. ఇక్కడ పనిచేసిన లైబ్రేరియన్లు రెండేళ్ల క్రితం ఒకరు, నాలుగేళ్ల క్రితం ఒకరు పదవీ విరమణ చేశారు. వారి స్థానంలో కొత్తవారు రాకపోవడంతో తాత్కాలికంగా లింగంపల్లి లైబ్రరీలో ఒక వ్యక్తికి రూ.1500 చెల్లించి నడిపిస్తున్నారు. అతడు ఉదయం గంట, సాయంత్రం గంట గ్రంథాలయాన్ని తెరుస్తున్నారు. ఎప్పుడు తీస్తారో.. ఎప్పుడు మూస్తారో తెలియక పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు.

ఈ కేంద్రంలో దిన, వార, పక్ష పత్రికలు మాత్రమే ఉంచుతున్నారు. నవలలు, ఇతర సాహిత్య పుస్తకాలు, దేశనాయకుల పుస్తకాలు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధపడేందుకు కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉండటం లేదు. కేవలం ఈ లైబ్రరీ పత్రికలకే పరిమితమైంది.



తాళం వేసిఉన్న శేరిలింగంపల్లి గ్రంథాలయం

గతమెంతో ఘనం

● లింగంపల్లి లైబ్రరీలో గతంలో మూడువేల మంది సభ్యులు ఉండేవారు. వారంతా వారికి కావాల్సిన పుస్తకాలు తీసుకునేందుకు మెంబర్లుగా చేరారు. మెంబర్‌షిప్ కోసం ప్రభుత్వానికి కొంత చెల్లించేవారు. వారికి కావాల్సిన పుస్తకాలు సాహిత్యం, నవలలు, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు తీసుకెళ్లేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కొత్త పుస్తకాల ఊసే లేదు.

● నిధులు వస్తున్నా నిర్వహణ గాలికి వదిలేశారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే వారినుండి స్థానిక సంస్థలు (మున్సిపాలిటీ, పంచాయతీలు)కు చెల్లించే రుసుంలో గ్రంథాలయం సెస్ పేరుతో 8శాతం అదనంగా వసూలు చేస్తున్నారు. అంటే ప్రతినెల లక్షలాది రూపాయలు ఈ శాఖకు వస్తున్నట్లు తెలుస్తోంది. నిర్వహణ పట్టించుకోక పోవడంతో సాహితీవేత్తలు, విద్యావేత్తలను కలిచి వేస్తోంది.

ప్రతిరోజూ లైబ్రరీకి వస్తాను



కేవలం వార్తా పత్రికలు మాత్రమే ఉంటున్నాయి. కేవలం ఒక గదిలోనే ఉదయం గంట, సాయంత్రం గంట మాత్రమే తెరుస్తున్నారు. నవలలు, నిరుద్యోగులకు కావాల్సిన పుస్తకాలు అందుబాటులో లేవు.

- హరిప్రసాద్, స్థానికుడు

30 ఏళ్లుగా గ్రంథాలయాలకు ఉద్యోగుల నియామకాలు లేవు



దీంతో వాటిని నడిపే వారు కరువయ్యారు. రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే లైబ్రరీల పరిస్థితి ఇలా ఉంటే మిగతా ప్రాంతాల్లో ఊహించుకోవచ్చు.

- రామస్వామియాదవ్, సామాజిక కార్యకర్త

సందయ్య ట్రస్ట్ సేవలు భేష్: ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

రాయదుర్గం, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): సందయ్య మెమోరియల్ ట్రస్టు విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. రాయదుర్గం, ఖాజాగూడ ప్రభుత్వ పాఠశాలలో సందయ్య ట్రస్ట్, ఆర్‌కేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ట్రస్టు సెక్రటరీ, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 20ఏళ్లుగా మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ సందయ్య ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో రూపొందించిన ఈ మెటీరీయల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మా ట్రస్టు తరఫున విద్యార్థులకు, పేదలకు రాబోయే రోజుల్లో మరింత సేవలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తాజ్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, నరేందర్‌ముదిరాజ్, కృష్ణ, నరేందర్‌యాదవ్, హనుమంతునాయక్, శ్యామ్, మేష్, అమర్ యాదవ్, స్వామీగౌడ్, తిరుపతి, మల్లేష్, రాజు, నిర్మల, భారతి, కల్పన తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రవికుమార్ యాదవ్

ప్రజా సమస్యలను పరిష్కరించాలి: ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట జలమండలి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కార్పొరేటర్లు మంజులరెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి జలమండలి అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు కాలనీవాసుల నుంచి వచ్చిన వినతి పత్రాలను పరిగణనలోకి తీసుకొని అత్యవసర పనులపై తక్షణమే స్పందించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదుపై స్పందించాలన్నారు. పలు కాలనీల నుంచి కాలనీవాసులు నేరుగా వచ్చి ప్రజావాణిలో వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా ఫిర్యాదులపై వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి డివిజన్‌లో మంచినీటి పైపులైను, యూజీడీ పైపులైను పనులకు ప్రతిపాదనలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రథమ ప్రాధాన్యతగా పనులు గుర్తించి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎంలు నారాయణ, డీజీఎం వెంకటేశ్వర్లు, శరత్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, మేనేజర్లు సుబ్రమణ్యం, యాదయ్య, సందీప్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, సునీత, రఘునాథ్‌రెడ్డి, బాలింగ్‌గౌతంగౌడ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జలమండలి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

నగరం నలు వైపులా వర్క్‌స్పేస్‌లు: మంత్రి శ్రీధర్‌బాబు



అమీర్‌పేటలో వెల్‌వర్క్ వర్క్‌స్పేస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

బంజారాహిల్స్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో మంచి వర్క్‌స్పేస్ లభ్యమవుతుందని, ఇతర నగరాలతో పోలిస్తే ఇక్కడ ధరలు కూడా తక్కువగా ఉన్నాయని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం అమీర్‌పేట ఎంపీఎం మాల్‌లో వెల్‌వర్క్ వర్క్‌స్పేస్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు నగరంలో పశ్చిమ ప్రాంతంలోనే ఐటీ స్పేస్ ఉందని, కానీ ప్రస్తుతం సెంట్రల్ హైదరాబాద్‌లో కూడా ఐటీస్పేస్, స్టార్టప్ కంపెనీల కోసం కూడా స్పేస్ అందుబాటులోకి రావటం మంచి పరిణామమన్నారు. దీనివల్ల నగరం అన్ని వైపులా అభివృద్ధి చెందుతుందని, నగరంలో అన్ని వైపులా ఇలాంటి వర్క్‌స్పేస్‌లు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. అలా చేయటం వల్ల స్టార్టప్ కంపెనీలతో పాటు చిన్నచిన్న కంపెనీలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పరిశ్రమల ద్వారా ఉపాధినిపెంచే దిశగా ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. నగరం చుట్టూ ఉన్న ఓఆర్ఆర్ పరిసర ప్రాంతాలలో కూడా వర్క్ స్పేస్ ఏర్పాటు కోసం ప్రయత్నిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

కళకళలాడుతున్న వ్యాపార కేంద్రాలు

భెల్‌కాలనీ, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే క్రిస్మస్ వేడుకలు భెల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీ, ఎల్‌ఐజీకాలనీ, విద్యుత్‌నగర్ తదితర ప్రాంతాలలోని చర్చిల్లో ఘనంగా ప్రారంభమైయ్యాయి. నెల రోజులుక్రితమే పలు చర్చిలల్లో క్రిస్మస్ సంబరాలను అట్టహాసంగా ప్రారంభమవ్వగా శనివారం ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినానికి మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో ఆయా చర్చిలల్లో పాస్టర్లు బైబులలోని ముఖ్య సందేశాలను తెలుపుతూ ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. యునైటెడ్ చర్చిలో క్రిస్మస్ వేడుకల కోసం భారీ ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో, రంగురంగుల కాయితాలు, బెలూన్లతో సుందరంగా అలంకరించారు.



ఎంఐజీ కాలనీలోని క్రీస్తు మందిరం



దుకాణాల్లో క్రిస్మస్ అలంకరణ వస్తువులు..

కిటకిటలాడుతున్న వ్యాపార కేంద్రాలు

క్రిస్మస్ సమయం కేవలం వారంరోజులు మాత్రమే ఉండడంతో దుకాణాలు, మాల్స్‌లలో వ్యాపారాలు ఊపందుకున్నాయి. దుకాణాల్లో క్రిస్మస్ సంబరాలను మొదలు పెట్టి, వినియోగదారులను ఆకర్షించే విధంగా విభిన్న వస్తువులు, స్టార్స్, క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు.



శిక్షణలో మహిళలు తయారు చేసిన వంటకాలు

ముగిసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ శిక్షణ

రాయదుర్గం, డిసెంబరు23 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని నిథమ్‌లో పదిరోజుల ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణ శిక్షణ సోమవారంతో ముగిసింది. ఈనెల 14నుంచి 24వ తేదీ వరకు నిర్వహించిన శిక్షణలో 28మంది మహిళలు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా అన్నం, టీ రకాలు, తెలంగాణ స్నాక్స్, స్వీట్లు, బేసిక్ గ్రేవీస్, బిర్యానీ, సావరీ వంటి వంటిలో శిక్షణ అందించారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వచ్చే ఏడాది మరో ఐదు బ్యాచ్‌లకు శిక్షణ ఇవ్వనున్నట్లు నిథమ్ డైరెక్టర్ హనుమంత్ కొండిబా తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణ శిక్షణ అనేకమంది మహిళలకు విజయవంతమైన వ్యవస్థాపకులుగా మారడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, మహిళలు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కొమిరిశెట్టి సాయిబాబా, రామస్వామియాదవ్

సంక్రాంతి ముగ్గుల పోటీలు

గచ్చిబౌలి, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని మహిళా కేంద్ర సహకార సంక్షేమం, కొమిరిశెట్టి ఫౌండేషన్, ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. విజేతలుగా నిలిచిన వారికి ఆయన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామస్వామి యాదవ్, వరలక్ష్మి, ట్రెజరర్ చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రగతి ఎన్‌క్లేవ్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 11నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎస్ఆర్ ఎస్టేట్, డీకే ఎన్‌క్లేవ్, ప్రశాంత్‌నగర్, సాయిరాంనగర్ ఏవిఆర్‌హోమ్స్, మహోదయ హోమ్స్, జేపీనగర్ మెయిన్ రోడ్డులో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

● 9.3కిలోల గంజాయి, ద్విచక్రవాహనం స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

చందానగర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతడి నుంచి 9.3కిలోల గంజాయి, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధి గోపన్‌పల్లిలో జరిగింది. రాజేంద్రనగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బీదర్‌కు చెందిన శ్రీకాంత్(25) బీదర్ నుండి హైదరాబాద్‌కు గంజాయి సరఫరా చేస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గోపన్‌పల్లి అండర్ బ్రిడ్జి వద్ద తనిఖీలు నిర్వహించారు. ద్విచక్రవాహనంపై వెళ్తున్న శ్రీకాంత్ పోలీసులను చూసి కంగారుపడ్డాడు. అనుమానంతో అతని అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి సరఫరా చేస్తున్నట్లు అంగీకరించారు. ఈ దాడుల్లో శేరిలింగంపల్లి ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్‌గౌడ్, ఎస్సైలు కిరణ్‌కుమార్, మొగలయ్య, సిబ్బంది ఉన్నారు.

ఐదుగురు బిల్డర్లపై కేసు

హైదర్‌నగర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను సీజ్ చేసినప్పటికీ, నిర్మాణాలు కొనసాగించిన పలువురు బిల్డర్లు, భవనాల యజమానులపై కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషనులో సోమవారం కేసులు నమోదయ్యాయి. మూసాపేట సర్కిల్ పరిధిలోని వసంత్‌నగర్, భగత్‌సింగ్ నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా పలువురు బిల్డర్లు నిర్మాణాలు చేపట్టారు. ఆయా నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పలుమార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకు స్పందించిన అధికారులు వాటిని సీజ్ చేశారు. అయితే సీజ్ చేసిన రిబ్బన్‌లను తొలగించిన భవన యజమానులు వారు అనుకున్న విధంగానే నిర్మాణాలు పూర్తిచేశారు. దీంతో ఆగ్రహించిన మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఏరులై పారుతున్న మురుగు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అడుగడుగునా మురుగునీటి నిల్వలు, చెత్త చెదారం దర్శనమిస్తోంది. వెరసి తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతోంది. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి న్యూవివేకానందనగర్ ప్లాట్ నంబర్ 80 వద్ద డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు లీకవుతూ రోడ్డుపై ఏరులై పారుతుంది. అదేవిధంగా ప్రసూననగర్ వెళ్లే దారిలోనూ ఇదే పరిస్థితి. మురుగుతో వచ్చే దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలియజేస్తున్నారు. మురుగు లీకైనప్పుడల్లా వచ్చి శుభ్రం చేస్తున్నారని, తర్వాత సమస్య మళ్లీ పునరావృతమవుతోందని కాలనీ వాసులు వాపోతున్నారు. పారిశుధ్య విభాగం అధికారులు పట్టించుకోకపోవడంతో పాటు సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఇలా జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మురుగునీటి లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.


న్యూవివేకానందనగర్ వద్ద లీకేజీకి కారణమైన మ్యాన్‌హోల్


ప్రసూననగర్ రోడ్డులో పారుతున్న మురుగు

పరిశీలిస్తా

ఈ విషయంపై కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ నర్సింహను వివరణ కోరగా న్యూవివేకానందనగర్‌లోని మురుగునీటి సమస్య తమ దృష్టికి రాలేదన్నారు. సమస్యను పరిశీలించి పరిష్కారం చూపుతామని హామీనిచ్చారు.


రోడ్డుపైనే పారుతున్న మురుగునీరు

మ్యాన్‌హోల్ లీకేజీని పరిష్కరించాలి

షాపూర్‌నగర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్ హెచ్ఏఎల్ కాలనీ సీఎంఆర్ స్కూల్ రోడ్డులో మ్యాన్‌హోల్ ఓవర్‌ఫ్లో కారణంగా మూడురోజుల నుంచి మురుగునీరు రోడ్డుపైన పారుతుండడంతో విపరీతమైన దుర్గంధం వెదజల్లుతుంది. దీనివల్ల ప్రజలు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లుతుందని ఆరోపిస్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

పాడుబడిన భవనంలోనే పాఠశాల

- స్కూలు వెనుకభాగంలో మురుగునీటి నిల్వ
- పరిసరాలూ అపరిశుభ్రమే
- వాజ్‌పేయినగర్‌లో ఇదీ పరిస్థితి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి వాజ్‌పాయినగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అధ్వానంగా మారింది. సుమారుగా మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకొని, కూలిపోయే పరిస్థితికి చేరుకుందని స్థానికులు తెలుపుతున్నారు. అదేవిధంగా బాలికల మూత్రశాల సమీపంలో ప్రహరీకి పగుళ్ల ఏర్పడి, ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. కొత్త భవనాన్ని నిర్మించాలని గతంలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఇక్కడ ఐదు తరగతులను నిర్వహిస్తుండగా మొత్తం 80 మంది వరకు చదువుతున్నారు. వీరికి అధికారిక లెక్కల ప్రకారం ముగ్గురు బోధనోపాధ్యాయులు, ఒక క్రీడోపాధ్యాయుడు ఉండాలి.

కేవలం ఇద్దరు అధ్యాపకులతోనే కాలం వెళ్లదీస్తున్నారు. అదనపు ఉపాధ్యాయుడితో పాటు పిల్లలను క్రీడల్లో రాణించేలా సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఏదైనా ప్రైవేట్ సంస్థ దత్తత తీసుకుని పాఠశాల భవనం కట్టించడంతో పాటు సిబ్బందిని నియమిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



కళా విహీనమైన పాఠశాల భవనం

పరిసరాలూ అపరిశుభ్రమే..

పాఠశాల వెనకాల మురుగునీరు పారుతూ ఆకుపచ్చగా మారిందంటే సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. పాఠశాల ముందు భాగంలో చెత్త, చెదారంతో పాటు చుట్టుపక్కలవారు రేకులు, ఇటుకలు పెట్టుకున్నారు. వాటిని తీసివేయాలని ఉపాధ్యాయులు చెప్పినా బెదిరింపులకు పాల్పడుతున్నారని సమాచారం. పాఠశాల ప్రహరీపై ఓ ఇంటి నిర్మాణదారుడు సిమెంట్ ఇటుకలను పెట్టి వదిలేశాడు. అవి ప్రమాదవశాత్తు పిల్లలపై పడిపోయే అవకాశముంది.


పాఠశాల మూత్రశాల వద్ద పగిలిన బండలు, పగుళ్లపడిన ప్రహరీ, పేరుకున్న చెత్త

ఫిర్యాదు చేసినా పట్టించుకోరా?

దుండిగల్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లోని దోబీఘాట్ వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాచేస్తున్నా అటువైపు అధికారులు కన్నెత్తికూడా చూడడంలేదని గాజులరామారం సర్కిల్ కార్యాలయం ముందు భగత్‌సింగ్‌నగర్ వాసులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోబీఘాట్‌లో కొందరు భూ కబ్జాదారులు అక్రమ నిర్మాణాలు చేపడుతూ, ఒక్కో ప్లాట్‌ను రూ. 50 లక్షలకు విక్రయిస్తున్నారన్నారు.

ఈ విషయంపై కుత్బు ల్లాపూర్ మండల రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించకపోవడంతోనే కార్యాలయం ముందు ఆందోళన చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నిద్రమత్తును వీడి ప్రభుత్వ భూమిని కాపాడాలని అన్నారు. లేదంటే కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున అధికారుల తీరుపై నిరసన చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థులను అభినందించిన అధ్యాపకులు

దుండిగల్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): చందానగర్‌లో ఫైల్‌వాన్ క్లబ్ ఇంటర్‌స్కూల్ చాంపియన్ 2024-25 పోటీలు తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో జరిగాయి. జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో కుత్బుల్లాపూర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ బహుమతిని సాధించారు. విజేతలైన దీక్షిత్, సుశాంత్, సల్మాన్, జ్ఞానేశ్వర్‌లను కళాశాల ప్రిన్సిపల్ డి.నాగేందర్, పీడీ సత్యనారాయణ, అధ్యాపకులు ఎ.ఉపేందర్, పి.ఉపేందర్‌లు అభినందించారు.


కబడ్డీలో విజేతలైన విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

పట్టుపడ్డ వాహనాల వేలం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ గోదావరి హోమ్స్‌లో ఎక్సైజ్ కార్యాలయంలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలంపాట నిర్వహించారు. మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్ ఆధ్వర్యంలో 18 వాహనాలకు వేలం వేయగా, వేలంపాటలో 13 మంది రూ.5 వేలను చెల్లించి పాల్గొన్నారు. 18 వాహనాలకు వేలం నిర్వహించగా, 16 వాహనాలను రూ. 97 వేలకు పాడుకోగా, 18 శాతం జీఎస్టీని చెల్లించి వాహనాలను తీసుకువెళ్లాలని సీఐ యాదయ్య తెలిపారు.

'ప్రజావాణి'కి 11 ఫిర్యాదులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 11 ఫిర్యాదులు అందినట్టు ఉప కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. పట్టణ ప్రణాళికా విభాగానికి 5, రెవిన్యూ విభాగానికి 1, ఇంజనీరింగ్ విభాగానికి 5 ఫిర్యాదులు వచ్చాయని తెలియజేశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని వెల్లడించారు.


పూజలు చేస్తున్న కేపీ విశాల్‌గౌడ్

దేవాలయాలను అభివృద్ధి చేసుకోవాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నపూర్ణ అన్నదాన నిధి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కోనేరు పునఃరుద్ధరణ కార్యక్రమం జరిగింది. దీనికి యువ నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేపీ విశాల్‌గౌడ్ హాజరై పూజలు నిర్వహించారు. 150 సంవత్సరాల క్రితం వేణుగోపాలస్వామి ఆలయాన్ని నిర్మించారని, ఆలయాన్ని అభివృద్ధికి అందరూ ముందుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ ప్రధాన అర్చకులు మధుసూధనాచార్యులు, కృష్ణచైతన్య రామానుజచార్యులు, జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపకరాలు లక్ష్మీదుర్గ, మంజులారాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

17 నుంచి చిత్తారమ్మ జాతర

షాపూర్‌నగర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): గాజులరామారం చిత్తరమ్మ జాతరకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ కూన అంతయ్యగౌడ్ తెలిపారు. జాతర అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అమ్మవారి జాతర ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తిచేసుకొన్న సందర్భంగా ఈ సంవత్సరం స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర జనవరి 17 నుంచి 25వరకు జరుగుతుందని, జనవరి మూడవ ఆదివారం 19న అమ్మవారి ప్రధాన జాతర జరుగుతుందని తెలిపారు. భక్తులు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కాగలరని కోరారు.


ఆలయ కమిటీ ఛైర్మన్ అంతయ్యగౌడ్

వాహన పరిమితికి మించి డ్రమ్ముల తరలింపు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): వాహనదారులు పరిమితికి మించి సరుకులను రవాణా చేయడం పరిపాటిగా మారింది. కుత్బుల్లాపూర్ సర్కిల్ ఫైప్‌లైన్ రోడ్డులో ఓ టాటా ఏస్ వాహనదారుడు నిబంధనలకు విరుద్ధంగా వందకుపైగా డ్రమ్ములను లోడ్ చేసుకుని వెళ్తున్నాడు. మార్గమధ్యంలో ప్రమాదవశాత్తు తాడు తెగి అవి కింద పడిపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రద్దీగా ఉండే రోడ్లపై ఇలా జరిగితే పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని, ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు.


వాహనంలో వందకుపైగా డ్రమ్ములను తరలిస్తున్న దృశ్యం


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పాఠశాలలను అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తాగునీటి సౌకర్యం సరిగా లేదని, ప్లే గ్రౌండ్, కిచెన్, మూత్ర శాలలను అభివృద్ధి చేయాలని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలో ఎన్నో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరిచామని, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరి, ఛైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, వైస్ ఛైర్మన్ గంగయ్యనాయక్, కౌన్సిలర్లు రవీందర్, సువర్ణదేవేందర్, ప్రవీణ్‌రావు, ప్రధానోపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కొలన్ హన్మంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలి

నిజాంపేట్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్రహోం శాఖామంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. అమిత్‌షా చేసిన వాఖ్యలపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించబోదన్నారు, ఈ సమావేశంలో ఆల్ ఇండియా దళిత సేవా అధ్యక్షుడు జేమ్స్ శ్రావణ్‌కుమార్, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం రాజేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పాలకృష్ణ,మైసగారి శ్రీనివాస్, బేక్ శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, గణేష్, పండరీరావు, సంతోష్, రాధాకృష్ణ,జెస్సీపాల్, ప్రేమ్ సాగర్‌తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

బైకును ఢీ కొట్టిన లారీ

- ఇద్దరు విద్యార్థులకు గాయాలు
- ఒకరి పరిస్థితి విషమం

హయత్‌నగర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): వేగంగా వస్తున్న లారీ బైకుపైన వస్తున్న ఇద్దరు విద్యార్థులను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన విద్యార్థులను పోలీసులు ఆస్పత్రికి తరలించారు. ఓ విద్యార్థి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం పెద్దఅంబర్‌పేట్ ఔటర్ రింగు రోడ్డు వద్ద జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మంచిర్యాల జిల్లా చెన్నూరుకు చెందిన రాజాపతి(20), అదే జిల్లాలోని సుద్దాల గ్రామానికి చెందిన అభిరాం(16) అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతున్నారు. వీరిందరు హయత్‌నగర్ భాగ్యలత కాలనీలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఉంటూ డిప్లొమా చేస్తున్నారు. సోమవారం ఉదయం 10గంటలకు బైకు పైన కళాశాలకు వెళ్లారు. మధ్యాహ్నం 1.30గంటలకు కళాశాల నుంచి హాస్టల్‌కు వస్తున్నారు. పెద్దఅంబర్‌పేట్ ఔటర్ రింగు రోడ్డు వద్దకు చేరుకోగానే కొహెడా సర్వీస్ రోడ్డు నుంచి జాతీయ రహదారిపైకి వస్తున్న టిప్పర్ విద్యార్థుల బైకును వేగంగా ఢీకొట్టింది. దీంతో ఇద్దరు విద్యార్థులు తీవ్ర గాయాలకు గురై రోడ్డుపైన పడి అపస్మారక స్థితికి చేరుకున్నారు. వెంటనే హయత్‌నగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర గాయాలకు గురైన ఇద్దరిని హయత్‌నగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. రాజాపతి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అభిరాం కాలుకు తీవ్ర గాయమైందని తెలిపారు. ఇద్దరికి తలకు ఇతర భాగాలకు కూడా గాయాలు అయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే

దుండిగల్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డీపోచంపల్లి డబుల్ బెడ్‌రూమ్ సముదాయం నుంచి సికింద్రాబాద్ వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రారంభించారు. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చిన మహానేత కేసీఆర్ అని, గత పాలకులు హయాంలో నిర్మించిన ఇరుకు ఇళ్లలా కాకుండా విశాలవంతమైన ఇళ్లను నిర్మించి ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. డబుల్ బెడ్‌రూమ్ లబ్దిదారులకు మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఇప్పటికే కుత్బుల్లాపూర్‌లోని అన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల్లో విద్యుత్, మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజ్, బస్సు సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచనలు, సలహాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణయాదవ్, సాయి యాదవ్, ఆనంద్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నాగరాజ్ యాదవ్, సోమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


బస్సును ప్రారంభించి, బస్సులో ప్రయాణం చేస్తున్న ఎమ్మెల్యే

చేతిపంపును మార్చరా..?

కుత్బుల్లాపూర్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి బాల్‌రెడ్డినగర్‌లోని శ్రీసాయిబాబా దేవాలయం సమీపంలోని చేతిపంపు నిరుపయోగంగా మారింది. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని చేతిపంపును ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.


శిథిలమైన చేతిపంపు

రైల్వే భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వండి : జీఎం

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): రైళ్ల నిర్వహణలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ రైల్ నిలయంలో సోమవారం రైల్వే సేఫ్టీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు. అరుణ్‌కుమార్‌జైన్ మాట్లాడుతూ..రాబోయే రుతుపవనాలను దృష్టిలో ఉంచుకుని రైలు కార్యకలాపాల పర్యవేక్షణ, భద్రతా పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. అలాగే, రైళ్ల సమయపాలనను విధిగా పర్యవేక్షించాలని, ట్రాక్‌ల నిర్వహణను ఆకస్మికంగా తనిఖీలు చేయాలన్నారు. సేఫ్టీ అంశాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి తరచూ కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. సమావేశంలో రైల్వే అదనపు జీఎం నీరజ్ అగర్వాల్, అన్ని డివిజన్ల రైల్వే మేనేజర్లు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

- డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

మోతీనగర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని మహిళలందరినీ కోటీశ్వరులుగా తయారుచేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం మాదాపూర్‌లోని దస్పల్లా హోటల్‌లో జరిగిన అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులను నగరంలోని శిల్పారామంలో అమ్ముకునే విధంగా చేసినట్లే, ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఏర్పాట్లు చేస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో తమ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల మేర మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఐటీమంత్రిశ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేసేందుకు తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు స్టాళ్లను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి ప్రతిభావంతులకు బహుమతులు అందజేశారు.


స్టాళ్లను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

పారిశుధ్య వ్యవస్థను గాడిలో పెట్టాలి

- ఎస్వీ కోఆపరేటివ్ సొసైటీలో అస్తవ్యస్తంగా చెత్త నిర్వహణ
- చెత్త కాలుస్తుండటంతో ఇబ్బంది పడుతున్న స్థానికులు

జీడిమెట్ల, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలోని ఎస్వీ కోఆపరేటివ్ సొసైటీలో పారిశుధ్యం దారుణంగా మారింది. ఐలా కార్యాలయంలో కొన్ని సంవత్సరాలుగా శానిటేషన్ టెండర్‌ను దక్కించుకుంటున్న వ్యక్తి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నా అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. కాంట్రాక్టర్ నామినేషన్ పద్ధతిపై కొంతకాలంగా చెత్త తొలగింపు పనులను నిర్వహిస్తున్నాడని, నిబంధనల ప్రకారం కార్మికులను ఏర్పాటుచేకుండా తూతూ మంత్రంగా పనులు సాగిస్తూ నెలవారి లక్షల రూపాయాలు బిల్లులు దండుకుంటున్నాడు. దీనికి ఐలా మేనేజర్ స్థాయి నుంచి కింది స్థాయి అధికారులంతా సహకరిస్తున్నారని స్థానిక పారిశ్రామికవేత్తలు ఆరోపిస్తున్నారు. అంతేకాక కొన్ని ప్రాంతాల్లో చెత్తను తొలగించకుండా నిప్పు పెడుతుండటంతో ఆ పొగను పీల్చి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇలా చెత్తను కాల్చివేయడంతో అక్కడ ఉన్న ఇనుప ముక్కలను సేకరించడానికి బాల కార్మికులు వస్తున్నారు. అంతేకాక ఇదే కాంట్రాక్టర్ మూడు నెలల క్రితం లక్షల రూపాయాలు తీసుకుని నాలా క్లీనింగ్ టెండర్ పనులను చేపట్టాడు. నామమాత్రంగా పూడిక తీయడంతో ప్రస్తుతం అది పూర్తిగా నిండిపోయింది. కాంట్రాక్టర్‌పై ఐలా, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్థాయి అధికారులు చర్యలు తీసుకుని పనులనుంచి తొలగించాలని, పారిశుధ్య వ్యవస్థను గాడిలో పెట్టాలని స్థానిక పారిశ్రామికవేత్తలు కోరుతున్నారు.


చెత్తలో ఇనుమును ఏరుకుంటున్న చిన్నారులు


ఎస్వీకోఆపరేటివ్ సొసైటీలో పేరుకుపోయిన చెత్త


బాధిత కుటుంబానికి నగదును అందజేస్తున్న ప్రశాంత్ గౌడ్

బాధిత కుటుంబానికి విరాళం అందజేత

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నప్పుడే గుర్తు పెట్టుకుంటారని కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్‌గౌడ్ అన్నారు. మున్సిపాలిటీలోని 13వ వార్డు, ఉమామహేశ్వరి కాలనీలో గత పది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ, రవి అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆయన వారి కుటుంబానికి రూ.10 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరుణ్‌రాజ్, యోగి, వెంకటయ్య, కావలి నవీన్, ఆంజనేయులు, బాలయ్యలు పాల్గొన్నారు.


ఎన్నికైన వారిని అభినందిస్తున్న శేఖర్‌యాదవ్

డివిజన్ స్థాయి బూత్ అధ్యక్షుల ఎన్నిక

జీడిమెట్ల, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు పున్నారెడ్డి అన్నారు. డివిజన్ స్థాయి బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. రాజమణి, రాఘవయ్య, సంతోష్‌యాదవ్, పుల్లారెడ్డి, నవీన్ కుమార్ యాదవ్, అరుణలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సురేష్‌రెడ్డి, రాజు యాదవ్, లత, శ్రీనివాస్‌చారి, రమేష్ యాదవ్ పాల్గొన్నారు.